

మహాదీక్షలో ఎంపీ ఆర్.కృష్ణయ్య తదితరులు

విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలి

రాంనగర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): పెరిగిన ధరల ప్రకారం రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్, గురుకుల పాఠశాల, కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం విద్యానగర్‌లో బీసీ భవన్ ఎదుట మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని డిమాండ్ చేస్తూ మహా దీక్ష నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు మూడు రెట్లు పెంచారనీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీలు మాత్రం పెంచలేదన్నారు. బీసీ సంక్షేమ సంఘం నేతలు వేముల రామకృష్ణ, సుధాకర్, నందగోపాల్, చంద్రశేఖర్‌గౌడ్, నరసింహగౌడ్, జి.కృష్ణయాదవ్, రాందేవ్‌మోదీ, హరీష్, నిఖిల్, ప్రవల్లిక, ఉమా, రిసితా, ఝాన్సీశ్రీ, స్వాతి, యామిని పాల్గొన్నారు.

లైబ్రరీకి రూ. లక్ష విలువగల పుస్తకాలు అందజేత

చిక్కడపల్లి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): టీవైఆర్ ఫౌండేషన్ చైర్మన్ టి. రాజు ఆధ్వర్యంలో గురువారం లక్ష రూపాయల విలువ చేసే పుస్తకాలు, బీరువాను చిక్కడపల్లి నగర గ్రంథాలయ సంస్థకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న టి. రాజును అభినందించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ళ జనార్దన్‌గౌడ్, జస్టిస్ చంద్రకుమార్, నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరు పద్మజ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, ఫౌండేషన్ వైస్ చైర్మన్ ప్రభావతి, ప్రధానకార్యదర్శి టి. రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

బర్కత్‌పుర, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ డివిజన్‌లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ కన్నె ఉమాదేవి తెలిపారు. గురువారం డివిజన్‌లోని మనియార్‌పట్టి బస్తీలో పాదయాత్ర చేసి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు భీమ్‌రాజ్, రవియాదవ్, రాజేందర్, రవి, రాములమ్మ పాల్గొన్నారు.



మనియార్‌పట్టి బస్తీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి

గాయనీగాయకులను ప్రోత్సహించాలి

చిక్కడపల్లి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): గాయనీగాయకులను ప్రోత్సహించాలని తెలుగు యూనివర్సిటీ పాలకమండలి మాజీ సభ్యుడు అన్నదాత మణి అన్నారు. శారద మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం త్యాగరాయగాన సభలో మెల్లమెల్లగా చల్లచల్లగా పేరిట తెలుగు, హిందీ సినీ గీత విభావరి జరిగింది. ఈ సందర్భంగా మణిని సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మాజీ ఏజీఎం త్రినాథరావు, గాయని శారద, లలితారావు, టీవీ రావు పాల్గొన్నారు.

'పెన్షనర్లకు కేటాయించిన భూమి అప్పగించాలి'

రాంనగర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్లకు 1991లో కేటాయించిన 189 ఎకరాల భూమి అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ మహిళా విభాగం చైర్మన్ జె.సూర్యకళ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ మహిళా విభాగం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెన్షనర్లకు కేటాయించిన భూమిని 2014లో ప్రభుత్వం రద్దు చేసి అన్యాయం చేసిందని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. సమావేశంలో సంఘం కో-చైర్మన్ ఝాన్సీరాణి, కన్వీనర్ లక్ష్మీబాయి, కో-కన్వీనర్ శ్రీదేవి, సభ్యులు స్వర్ణకుమారి, రాజేశ్వరమ్మ, వై.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ ప్రధాన కార్యదర్శిగా వీరేందర్



ముషీరాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): బాపూజీనగర్‌కు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కె. వీరేందర్ వీర శైవ లింగాయత్ ముషీరాబాద్ సమాజం ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని సమాజం అధ్యక్షుడు ఎం. గౌరీశంకర్ గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా వీరేందర్ మాట్లాడుతూ.. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వీరశైవ లింగాయత్‌లు రాణించేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు.

లెప్రసీ వ్యాధిపై అవగాహన

రాంనగర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం రాంనగర్ డివిజన్‌లో బాకారం, హరినగర్, బొమ్మలగుడి ప్రాంతాలలో లెప్రసీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య శాఖ ప్రతినిధులు హరిప్రసాద్, భాగ్యలక్ష్మి, ఆశావర్కర్ పద్మ ఇంటింటికి వెళ్లి వ్యాధి లక్షణాలు, నివారణ, రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు కలకోట అరుణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

'గోవుల రక్షణకు హైకోర్టు తీర్పును అమలు చేయాలి'

బర్కత్‌పుర, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): గోవుల రక్షణకు హైకోర్టు తీర్పును పటిష్ఠంగా అమలు చేయాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవాధ్యక్షుడు మహేష్ అగర్వాల్ కోరారు. తెలంగాణ గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం కామధేను, గోవర్ధనగిరి, గోవిజ్ఞాన సంధ్యా కేంద్రంలో గోవులకు దానా పంపిణీ చేశారు. కాచిగూడ గోశాల ఫెడరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిలో గోశాలల్లో, రోడ్డుపై తిరిగే గోవులు, పశువులకు మంచినీటి వసతి, దానా ప్రభుత్వం పంపిణీ చేయాలని కోరారు.

టీకొట్టు యజమాని దారుణ హత్య

● ఓ మహిళతో వివాహేతర సంబంధం వల్లే..

రాంనగర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళతో ఉన్న వివాహేతర సంబంధం కారణంగా హోటల్ నిర్వాహకుడు దారుణహత్యకు గురయ్యాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భోలక్‌పూర్‌లో మండిగల్లీ వద్ద మహ్మద్ గౌస్(45) కొంతకాలంగా మాలిక్ ఛాయ్ హోటల్ నిర్వహిస్తున్నాడు. ఆయనకు భార్య నూర్జహాన్, ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరు మేడ్చల్ జిల్లా డబీర్‌పురలో ఉంటున్నారు. గౌస్ భోలక్‌పూర్‌లో హోటల్ నిర్వహిస్తూ రెండు రోజులు ఇక్కడ ఉంటూ, రెండు రోజులు డబీర్‌పుర వెళ్లి వస్తుంటాడు. హోటల్ వద్దే రూమ్ అద్దెకు తీసుకుని అందులో ఉంటున్నాడు. ఈ క్రమంలో గౌస్‌కు ఆ ఇంటి మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఆమె భర్త చనిపోవడంతో గౌస్‌కు ఆ మహిళతో వివాహేతర సంబంధం మరింత బలపడింది. ఇదిలా ఉండగానే గౌస్ వద్ద హోటల్‌లో పనిచేస్తున్న ఫయాజ్ అహ్మద్(45)తో కూడా ఆమె వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఆమెను వివాహం చేసుకున్నానని ఫయాజ్ బయట ప్రచారం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న గౌస్ అతడిని పనిలో నుంచి తీసేశాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. గత శనివారం ఫయాజ్ అహ్మద్, గౌస్ గొడవపడ్డారు. గౌస్‌ను హతమార్చాలని ఫయాజ్ పథకం వేశాడు. గురువారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో టీ కొట్టులో ఉన్న గౌస్ వద్దకు ఫయాజ్ వెళ్లి తన వద్ద ఉన్న కత్తితో గౌస్ మర్మాంగాల సమీపంలో, తొడపై, పొత్తికడుపులో పొడవడంతో తీవ్రంగా రక్తస్రావం కావడంతో అక్కడే మెట్లపై పడిపోయాడు. స్థానికులు ముషీరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకుని గౌస్‌ను అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించగా కొద్దిసేపటికి మృతిచెందాడు. భార్య నూర్జహాన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం.



మహ్మద్ గౌస్(ఫైల్)

వివాదాస్పదం..

● ప్రొటోకాల్ పాటించలేదని ఆగ్రహం

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అడ్డుకున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఓపెన్‌జిమ్ ప్రారంభోత్సవం

ముషీరాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం వివాదాస్పదంగా మారింది. ప్రొటోకాల్ పాటించడంలేదని బీఆర్‌ఎస్ నాయకులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అడ్డుకున్నారు. దీంతో బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. గురువారం సాయంత్రం ముషీరాబాద్ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీ, ఎంసిహెచ్ కాలనీ, వైఎస్ఆర్ పార్కులో ఓపెన్‌జిమ్‌ల ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్ వెళ్తున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు ఫ్రెండ్స్ కాలనీకి చేరుకున్నారు. కిషన్‌రెడ్డి కారు దిగి ప్రారంభోత్సవానికి వెళ్తుండగా అడ్డుకునేందుకు యత్నించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు సమాచారం ఇవ్వకుండా ఎలా ప్రారంభిస్తారని బీఆర్‌ఎస్ నాయకులు శివముదిరాజ్, శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యేను పిలిపించండి.. ఓపెన్‌జిమ్ ప్రారంభిస్తామని కిషన్‌రెడ్డి వారికి సూచించగా ముఠాగోపాల్‌కు ఫోన్ చేశారు. ప్రైవేట్ ప్రోగ్రామ్ కావడం వల్ల మీకు సమాచారం ఇవ్వలేదని ఎమ్మెల్యేకు కిషన్‌రెడ్డి చెప్పారు. వైఎస్ఆర్ పార్కు వద్ద మరో జిమ్ ప్రారంభిస్తున్నామని, మీరు రావాలని కోరారు. దీంతో బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకుల మధ్య గొడవ సద్దుమణిగింది.

ఓపెన్‌జిమ్‌ల ప్రారంభోత్సవం అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఓపెన్‌జిమ్‌లు, స్కూల్స్‌లో ఫర్నిచర్, ఆర్వో ప్లాంట్‌లను ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేష్‌రాం, జాయింట్ కన్వీనర్ ఎం నవీన్‌గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బద్రినారాయణ, కంచికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అడ్డుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు

వ్యాయామంతో మెరుగైన ఆరోగ్యం

చిక్కడపల్లి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ప్రతి రోజూ వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం చిక్కడపల్లి పీపుల్స్ పార్కులో కార్పొరేటర్ స్పెషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) నిధులు రూ. 11 లక్షలతో నిర్మించిన ఓపెన్‌జిమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మానసిక ఒత్తిడిని తగ్గించడానికి వ్యాయామం దోహద పడుతుందన్నారు.

కార్పొరేటర్ ఎ. పావనివినయ్‌కుమార్, కాలనీ అధ్యక్షుడు గంగరాజు, రామారావు, శివకుమార్, పూస రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే మోదీ ప్రభుత్వ ధ్యేయం

ఎంపీ డాక్టర్ లక్ష్మణ్

కవాడిగూడ, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): తాళ్లబస్తీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్, లోయర్ ట్యాంక్‌బండ్ కుక్కల తూమ్ దోబీఘాట్‌లో రూ. 4.75 లక్షలతో ఏర్పాటు చేసిన పవర్ బోరింగ్‌ను ఎంపీ డా. లక్ష్మణ్ గురువారం ప్రారంభించారు. అనంతరం దోమలగూడ మునిసిపల్ క్వార్టర్స్‌లో నిర్మించనున్న కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులను కార్పొరేటర్ జి. రచనశ్రీతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను బీజేపీ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి. రవీందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు జి. వెంకటేష్, పరిమల్‌కుమార్, రంగరాజ్‌గౌడ్, విశ్వం, ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ ఎం రమేష్‌రాం, ఓబీసీ మోర్చానగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, కవాడిగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంసీ మహేందర్‌బాబు, ఎ. ప్రభాకర్‌గంగపుత్ర, తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ ఎం. నర్సింహ, రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మందలపు గాంధీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపల్లి రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి చుక్కన్న, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శులు బి చంద్రమోహన్, ఎన్. రాజు, కుక్కల తూమ్ దోబీఘాట్ అధ్యక్షుడు ఎం.శ్రీను పాల్గొన్నారు.



దోమలగూడ కమ్యూనిటీహాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న డా. కె. లక్ష్మణ్, కార్పొరేటర్ రచనశ్రీ

పవర్ బోర్ ప్రారంభం

చిక్కడపల్లి: అశోక్‌నగర్ వెల్ఫేర్‌సెంటర్ కమ్యూనిటీహాల్‌లో ఎంపీ లాడ్స్ నిధులతో ఏర్పాటు చేసిన పవర్‌బోర్‌ను ఎంపీ డా. లక్ష్మణ్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎ. పావని, బీజేపీ నేతలు పూస రాజు, వినయ్‌కుమార్, అశోక్‌నగర్ వెల్ఫేర్ సెంటర్ అధ్యక్ష, కార్యదర్శులు రామ్మూర్తి, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజూ వ్యాయామం చేయాలి

రాంనగర్: వీఎస్టీ చౌరస్తాలోగల పార్కులో రూ. 10.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్‌జిమ్‌ను ఎంపీ డా. లక్ష్మణ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య భారత్ నిర్మాణం కోసం ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి రోజూ వ్యాయామం, వాకింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రవిచారి, బీజేపీ నేతలు పూసరాజు, రమేష్‌రాం, పార్థసారథి, జైపాల్‌రెడ్డి, అరుణ్, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్య, వైద్యంపై సీఎం దృష్టిసారించాలి

ముషీరాబాద్: విద్య, వైద్యంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టాలని ఎంపీ డా. కె. లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం ముషీరాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆర్వో ప్లాంట్, భోలక్‌పూర్ డివిజన్ గంగానగర్‌లో పవర్‌బోరింగ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముషీరాబాద్, గంగపుత్ర కాలనీ, మొరంబొంద ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు, కార్పొరేటర్లు సుప్రియ, రవిచారి, బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ రమేష్‌రామ్, జాయింట్ కన్వీనర్ ఎం. నవీన్‌గౌడ్, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ గడ్డం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమం చేపట్టాలి

కవాడిగూడ, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమం చేపట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ టి. సాగర్ పిలుపునిచ్చారు. రైతువ్యతిరేక చర్యలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఇందిరా పార్కు ధర్నాచౌక్ వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. టి. సాగర్ మాట్లాడుతూ.. రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇస్తూ ప్రత్యేక చట్టం తీసుకురావాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, నాలుగు కార్మిక కోడ్స్ రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిరోజులను 200కు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పథకంలో రోజుకు రూ. 600 కూలీ చెల్లించాలని, 57 ఏళ్లు నిండిన రైతులందరికీ నెలకు పదివేల పెన్షన్ ఇవ్వాలని, రైతు ఉద్యమంలో చనిపోయిన 750 కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు.



అభివాదం చేస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ సాగర్, వ్యవసాయ, కార్మిక సంఘాల నేతలు

నీతి ఆయోగ్ చెప్పేవన్నీ అవాస్తవాలే


సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పశ్యపద్మ మాట్లాడుతూ.. రైతుల కోసం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తే ఆహార ధాన్యాల ధరలు పెరుగుతాయని, వినియోగదారులపై భారం పడుతుందని, దేశ అభివృద్ధి కుంటుపడుతుందని, బడ్జెట్ కేటాయించలేమని నీతి ఆయోగ్ అవాస్తవాలను ప్రచారం చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం పదేళ్లలో రైతుల మద్దతు ధర కోసం ఎంత బడ్జెట్ కేటాయించిందో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహాధర్నాలో సంయుక్త కిసాన్‌మోర్చా కన్వీనర్ రాయల చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు బి. వెంకట్, సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్లు భిక్షపతి, మండల వెంకన్న, విస్సా కిరణ్, జక్కుల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె. కాంతయ్య వెంకట్రామ్, కార్మిక సంఘం నాయకులు భూపాల్, సూర్యం, ఎం. శ్రీనివాస్, జనార్దన్, మహిళా సంఘం నాయకురాళ్లు ఝాన్సీ, అరుణ, అనురాధ, సంధ్య పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

రూ. 10 లక్షలతో పార్కులో అభివృద్ధి పనులు

కవాడిగూడ, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ఎస్‌బీహెచ్ కాలనీ పార్కులో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు ముఠా జైసింహ, కవాడిగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల శ్యామ్‌యాదవ్, ఎన్‌డీ సాయికృష్ణ, నాయకులు జి. రాజశేఖర్‌గౌడ్, డాక్టర్ శ్రీహరి, వాసు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మాజీ ఎంపీ వి. హనుమంతరావు, మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి రమేష్ దంపతులు

ఘనంగా నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం

నల్లకుంట, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): తిలక్‌నగర్ రైల్వే బ్రిడ్జి సమీపంలోగల నల్లపోచమ్మ నాగదేవత ఆలయ 15వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గటలకు 108 కలశాలతో అభిషేకం, 9 గంటలకు చండీహోమం నిర్వహించారు. మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు, మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి రమేష్ దంపతులు పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పులి జగన్, దిడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

షిరిడీ సాయిబాబా ఆలయం..

రాంనగర్: జెమినికాలనీలో షిరిడీ సాయిబాబా దేవాలయ 10 వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, ముఠా జైసింహ, వై. శ్రీనివాస్, శివముదిరాజ్ పూజలు చేశారు. అనంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు బండారి కౌశల్య, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

సర్కిల్-16 ఏఎంహెచ్‌వోగా హేమలత

గోల్నాక, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్కిల్-16 ఏఎంహెచ్‌వోగా డాక్టర్ హేమలత గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆమెకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేష్ పాల్గొన్నారు.

నకిలీ డాక్టర్ గుట్టురట్టు

● అనుమతి లేకుండా క్లినిక్ నిర్వహణ

అంబర్‌పేట, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): నకిలీ ధ్రువపత్రాలు పెట్టుకుని డాక్టర్‌గా ప్రాక్టీస్ చేస్తున్న ఓ వ్యక్తిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. కరీంనగర్ జిల్లాకు చెందిన రాజు గంగారం పలువురు డాక్టర్ల వద్ద పనిచేశాడు. సులువుగా డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో అంబర్‌పేట పటేల్‌నగర్‌లో శ్రీసాయి వెంకటేశ్వర క్లినిక్, డాక్టర్ ఎ.రాజు ఫ్యామిలీ ఫిజీషియన్ పేరుతో ప్రాక్టీస్ ప్రారంభించాడు. మెడికల్ బోర్డు నుంచి అనుమతి పత్రాలు లేకుండా రోగులకు వైద్యం చేస్తున్నాడు. సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం రాత్రి క్లినిక్‌పై దాడి చేసి డిస్పోజబుల్ ఇంజక్షన్ సెలైన్ బాటిల్స్, స్టెతస్కోప్, వేయింగ్ మిషన్ తదితర వైద్య సామగ్రిని సీజ్ చేశారు. రాజును అంబర్‌పేట పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుమార్తె పెళ్లి కావడం లేదని తల్లి ఆత్మహత్య

బర్కత్‌పుర, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): కుమార్తె పెళ్లి కావడం లేదని మనస్తాపంతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. మహారాష్ట్రకు చెందిన శంకర్‌రావు భార్య దర్వేర్ భాగ్రత (43), ఇద్దరు పిల్లలతో కలిసి నింబోలిఅడ్డలో నివసిస్తున్నాడు. కొన్నాళ్ల క్రితం శంకర్‌రావు భార్య, పిల్లలను వదిలిపెట్టి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. భాగ్రత ఇళ్లలో పని చేస్తూ పిల్లలను పోషిస్తోంది. డబ్బులు లేకపోవడం, కుమార్తెకు పెళ్లి కాకపోవడంతో భాగ్రత బుధవారం ఇంట్లో లైజాల్ తాగింది. అపస్మారకస్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. కాచిగూడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

బర్కత్‌పుర, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. విద్యానగర్ - జామైఉస్మానియా రైల్వే స్టేషన్ల మధ్య 50 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి గురువారం పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తున్నాడు. వెనుక నుంచి వేగంగా వచ్చిన రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దివ్యాంగ విద్యార్థులకు ఆర్థిక సాయం



దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆస్పత్రి ప్రాంగణంలోగల పాఠశాలలో దివ్యాంగులైన పదిమంది పేద విద్యార్థులకు ఏడాది ఫీజు రూ. 1.35 లక్షల చెక్కును వారి తల్లిదండ్రులకు అందజేస్తున్న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, స్ఫూర్తి భవన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.మధుసూదన్‌యాదవ్

- నల్లకుంట, ఆంధ్రజ్యోతి



కార్యక్రమంలో స్వామిగౌడ్, బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు

బీసీలు రాజ్యాధికార సాధనకు కృషి చేయాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): బీసీలు రాజ్యాధికార సాధనకు కృషి చేయాలని శాసనమండలి మాజీ చైర్మన్ కె. స్వామిగౌడ్ పిలుపునిచ్చారు. ఆదర్శకిరణం ఆధ్వర్యంలో గురువారం త్యాగరాయగానసభలో మహిళా దినోత్సవం-బీసీ మహిళలసాధికార సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బీసీ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. సంస్థ చైర్మన్ వంగాల బాల్‌రాజ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోదావరి పాలిమర్స్ చైర్మన్ రాజేంద్రకుమార్, వంగాల సుజాల బాల్‌రాజ్‌గౌడ్, పి. స్వామిగౌడ్, కందగట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

మాదిగ, మాదిగ ఉపకులాలకు

కార్పొరేషన్ ఏర్పాటును స్వాగతిస్తున్నాం

రాంనగర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): మాదిగ, మాదిగ ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి (టీఎంపీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గారె వెంకటేష్ అన్నారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. మాదిగల భవిష్యత్ కార్యాచరణ, మాదిగలు ఎదుర్కొంటున్న పలు అంశాలపై చర్చించారు. మాదిగ, మాదిగ ఉప కులాల కార్పొరేషన్‌కు సంవత్సరానికి రూ. 30 వేల కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంచందర్, ఉపాధ్యక్షుడు సెవెల లక్ష్మణ్, రాష్ట్ర మహిళ కో-ఆర్డినేటర్ మేకల అనిత, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు బొర్రా సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా 100 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తాం : ఐపీసీ

నల్లకుంట, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 100 ఎంపీ స్థానాల్లో భావసారూప్యతగల పార్టీలతో కలిసి పోటీ చేస్తామని ఇండియన్ ప్రజా కాంగ్రెస్(ఐపీసీ) వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కేటీ శ్రీధర్ వెల్లడించారు. తెలంగాణలో 17, ఏపీలో 25, 175 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. గురువారం హైదర్‌గూడలో ఎన్‌ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా సంపూర్ణ మద్యపాన నిషేధమే తమ పార్టీ ఏకైక లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ సిద్ధాంతాలకు ఆకర్షితులైన ఎన్ఆర్ఐ కొప్పర్ల పద్మాకర్, నర్రి స్వామి కురుమలకు ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో ఐపీసీ నాయకులు నంది కొండల్‌రావు, శివపావని, సుజాత, అంజనీదేవి, సరిత, ఉదయలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు అందుకున్న వారితో అతిథులు

ఉమెన్ ఐకాన్ ఆఫ్ ద ఇయర్ అవార్డుల ప్రదానం

చిక్కడపల్లి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): సాంస్కృతిక సంఘసేవాసంస్థ కళానిలయం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి త్యాగరాయగానసభలో ఉమెన్ ఐకాన్ ఆఫ్ ద ఇయర్ 2024 అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. వివిధరంగాల నుంచి ఎంపికచేసిన పలువురు ప్రముఖులకు కేంద్ర మాజీమంత్రి సముద్రాల వేణుగోపాలచారి అవార్డులను ప్రదానం చేసి సన్మానించారు. తొలుత నిర్వహించిన సినీసంగీత విభావరి అలరించింది. కార్యక్రమంలో ప్రముఖులు హైమవతి బీమన్న జ్యోతి కురుమాను, వైఎస్ఆర్ మూర్తి, వీరభోగ వసంతరాయలు, ప్రార్థిని, సురేందర్, పుష్పలత పాల్గొన్నారు.